బీఆర్ఎస్‌దే.. భవిష్యత్

- నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దు
- త్వరలో గద్వాలలో కేటీఆర్ సభ
- బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతు
- పార్టీ శ్రేణులతో సమావేశం

పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న బాసు హన్మంతు

గట్టు, జూలై 21 : రాబోయే రోజుల్లో భవిష్యత్ బీఆర్ఎస్‌దేనని బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతు స్పష్టం చేశారు. బలిగేరలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ నాయకత్వం లేదని ఎవరూ అధైర్యపడవద్దని హితవు పలికారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు. గ్యారెంటీల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. రుణమాఫీ అని ప్రకటించిన ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో కూడా నిధులు జమ చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలోనే గద్వాలకు రానున్నారని, సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం తిరిగి పార్టీ శ్రేణులను సభకు తరలించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంగడి బస్వరాజు, నాయకులు వెంకటేశ్, రాజునాయుడు, మద్దిలేటి, నాగరాజు, గట్టన్న, వీరేశ్, తిమ్మప్ప, లక్ష్మన్న, లోకేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న ఈవో

అలంపూర్, జూలై 21: ఐదో శక్తి పీఠమైన జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం తెలంగాణ వికలాంగుల హక్కుల చట్టం 2016 కమిషనర్ శ్రీమతి శైలజ దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురేందర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. కమిషనర్ వెంట ఐసీడీఎస్ సిబ్బంది ఉన్నారు.

జిల్లా కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఎంసీహెచ్ వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జూలై 21 : కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు వార్డుల్లో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల పరిస్థితులను, పట్టణంలోని జనరల్, మాతా శిశు సంరక్షణ దవాఖానలు, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎర్రగట్టు కుంటలోని నీళ్లు జనవాసంలోకి రాకుండా ఉండేందుకు పనులను చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మహేశ్‌కు సూచించారు. అనంతరం జిల్లాలోని దవాఖానకు వెళ్లి అక్కడి రోగులు, బాలింతలను, గర్భిణులకు అందించే వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితులలో దవాఖానకు వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాకనాటికృష్ణయ్య, సతీశ్, వెంకటయ్యయాదవ్, పగిడాల శ్రీనివాస్, కౌన్సిలర్ సత్యమ్మ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేత

పెబ్బేరు, జూలై 21 : పెబ్బేరు పట్టణానికి చెందిన దివ్యాంగుడు బాలయ్యకు పెబ్బేరులో ఎనిమిదో వార్డులో ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ట్రైసైకిల్ అందజేశారు. పట్టణ పర్యటనలో భాగంగా డీఆర్‌డీఏ ద్వారా మంజూరైన ట్రైసైకిల్‌ను లబ్ధిదారుడికి అందజేశారు. అలాగే గురుపౌర్ణమి సందర్భంగా షిర్డీసాయి ఆలయం, నిర్మలాచల రాజయోగ ఆశ్రమంలోని కాశీ విశ్వేశ్వర బాలబ్రహ్మేంద్రస్వామి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

అమరచింత, జూలై 21: వారంరోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జూరాల ప్రాజెక్టు పరిసరా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు సూచించారు. ఆదివారం ఆయన జూరాల ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు అధికారులను వరద నీరు ఎంత వస్తుంది, దిగువకు ఎంత వదులుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గంటగంటకు వరదనీరు పెరుగుతుందని సమాచారం అందుతుండడంతో మండల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ప్రాజెక్టు పరసరా ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా చూడాలని, సందర్శకులు అధికారులకు సహకరించి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ శివశంకర్, అమరచింత ఎస్సై సురేశ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.235 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS,
BR. Mahabubnagar ... Disputant
And
M. Narsimha and others ... Opponents
NOTICE
To
1) M. Narsimha S/o M. Bala Swamy, aged 41 years, Occ: Home Guard & Milk Business, O/o Wanaparthy, R/o H.No. 41-4, Bandarnagar, Near RTC Bus Stand, Wanaparthy Mandal & Dist.
2) A. Rajesh S/o A. Chandraiah, Aged 38 years, Occ: Asst. Executive Engineer, O/o Asst. Executive Engineer, Priyadarshini Jurala Project Exe. Sub-Division No.4, Gadwal, R/o H.No.41-4, Bandarnagar, Near RTC Bus Stand, Wanaparthy Mandal & Dist.,
4) A. Bhaskar S/o A. Bala Swamy, Aged: 32 years, Occ: Mandal Engineering Officer, O/o Mandal Prajaparishath, Narayanpet, R/o H.No.41-26, Bandarnagar, Near RTC Bus Stand, Wanaparthy Mandal & Dist. ...OPPONENTS- 1, 2, 4
Claim for Recovery of Rs. 4,20,177-00 (Rupees four Lakhs twenty thousand one hundred and seventy seven only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-07-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

జ(ల)న సందడి

- జూరాలకు పెరిగిన సందర్శకుల తాకిడి
- సెల్ఫీలు దిగుతూ సందడి చేసిన యువత
- సండే కావడంతో తరలివొచ్చిన జనం
- కార్లు, ఆటోలు, బైక్‌లతో నిండిపోయిన బ్రిడ్జ్ రోడ్డు

ధరూరు/అమరచింత, జూలై 21 : ఎగువన కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల నుంచి భారీగా వరద వస్తున్న నేపథ్యంలో జూరాల ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. జూరాల 17 గేట్లు ఎత్తి శనివారం నుంచి వరదను దిగువకు వదలడంతో కృష్ణమ్మ తల్లి పరవళ్లు తొక్కుతూ శ్రీశైల మల్లన్న చెంతకు పరుగులు పెడుతున్నది. ప్రస్తుతం జూరాల ప్రాజెక్ట్‌కు లక్ష క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లోగా వస్తుండగా ప్రాజెక్ట్ అధికారులు 22 గేట్లను ఎత్తి 84,524 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో జూరాల ప్రాజెక్ట్ జల సవ్వడుల అందాలను చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సందర్శకులు కుటుంబ సమేతంగా తరలివచ్చి జూరాల అందాలను, కృష్ణమ్మ ప్రవాహాన్ని తిలకిస్తూ మంత్రముగ్ధులవుతున్నారు. యువకులు ప్రత్యేకంగా సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. రైతులు కూడా ప్రాజెక్ట్‌పై ఫొటోలు దిగుతూ ఆనందంగా గడుపుతున్నారు. దీంతో ప్రాజెక్ట్ రోడ్లన్నీ కార్లు, ఆటోలు, బైక్‌లతో నిండిపోయాయి. చేపల దుకాణాలు కిటకిటలాడాయి.

భర్త, పిల్లలను ఫొటో తీస్తున్న మహిళ

గేట్ల వద్ద సెల్ఫీ తీసుకుంటున్న దోస్తులు

ఐస్‌క్రీమ్ తింటూ సెల్ఫీ తీసుకుంటున్న యువకులు

కూతురితో కలిసి సెల్ఫీ తీసుకుంటున్న యువ జంట

ప్రతి విద్యార్థికి వసతి గృహాల్లో ప్రవేశం కల్పించాలి

గద్వాల, జూలై 21 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు కల్పించాలని వసతి గృహ విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారతవిద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ బీసీ వసతి గృహాలకు ఆన్‌లైన్ ప్రవేశాలు ప్రారంభించిన తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన లేక పోవడం, సకాలంలో మీసేవ కేంద్రాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో దరఖాస్తులు చేయడం ఆలస్యమైందన్నారు. దీంతో ప్రస్తుత జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రవేశాలు కల్పించ లేమని చెబుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చింతలపేటలోని బీసీ బాలుర వసతి గృహంలో ప్రవేశాల కోసం ఇంకా 160మంది విద్యార్థులు, బాలికల వసతి గృహానికి 150 పైగా విద్యార్థులు ప్రవేశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. బీసీ వసతి గృహంలో ప్రవేశాలు కల్పించలేనివారికి ప్రత్యామ్నాయంగా చింతలపేటలోని ఆనందనిలయం ఎస్సీ–ఏ, గంజిపేటలో ఉన్న ఎస్సీ–బీ వసతి గృహాల్లో ప్రవేశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో విద్యార్థి సంఘం నాయకులు శివకుమార్, చరణ్, రవితేజ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ప్రభుత్వం ఈనెల 24వ తేదీ నుంచి నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఐకేపీ, వీవోఏల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆసంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.అసెంబ్లీలో తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజి, తిమ్మప్ప, తిరుమలేశ్, భీమేశ్, శ్రీనివాసులు, జయన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నదీతీర గ్రామాల్లో పోలీసుల చాటింపు

పెబ్బేరు, జూలై 21: మండలంలోని కృష్ణానది తీర రాంపురం, రంగాపురం, జనుంపల్లి, పెంచికలపాడు, మునగమాన్‌దిన్నె, ఈర్లదిన్నె, బూడిదపాడు, గుమ్మడం, యాపర్ల, తిప్పాయిపల్లి, సూగూరు ప్రజలను పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. బృందాలుగా ఏర్పడి ఆదివారం చాటింపు వేయించారు. కృష్ణానదికి వరదలు వస్తున్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా బయటికి రావాలని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల వారు ముఖ్యంగా నదికి దగ్గరలో ఉన్న ఇండ్ల వారు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. చెట్ల కింద, పాత ఇండ్లలో ఉండరాదని, కరెంట్ స్తంభాలను తాకరాదని ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు.

తృటిలో తప్పిన ప్రమాదం

కొత్తకోట, జూలై 21 : ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అజాగ్రత్త వల్ల ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం మండలంలోని నాటవెల్లి గ్రామ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున హైదరాబాద్ నుంచి మదనపల్లికి వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. బస్సులో 26 మంది ప్రయాణికులు ఉండగా ముందు సీట్లో కూర్చున్న మదనపల్లికి చెందిన శ్రీనివాసులకు స్వల్ప గాయాలయ్యాయి. మిగితా ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రయాణికులను మరో బస్సులో వారి గమనస్థలానికి చేర్చినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

రైతు సంఘం విరాళం

పెబ్బేరు, జూలై 21: పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం గ్రామస్తులు రూ.30వేలు నగదును విరాళంగా అందజేశారు. ఆదివారం స్థానిక రైతు సంఘం సభ్యులు సమావేశమై వలంటీర్ల నియామకం, ఇతర అవసరాల నిమిత్తం హైస్కూల్‌కు రూ.20వేలు, ప్రాథమిక పాఠశాలకు రూ.10వేలు ఉపాధ్యాయుడు శంకర్‌గౌడ్‌కు అందజేశారు.

అధికారుల బదిలీ

గద్వాలటౌన్, జూలై 21 : జిల్లా విద్యాశాఖ అదనపు డైరెక్టర్‌గా, ఇన్‌చార్జి డీఈవోగా విధులు నిర్వర్తిస్తున్న ఇందిరను హైదరాబాద్ జవహర్ బాలభవన్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. కాగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆమె జవహర్ బాలభవన్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూనే జోగులాంబ గద్వాల జిల్లా డీఈవోగా అదనపు బాధ్యతలతో విధులు నిర్వర్తించనున్నారు. నూతన అదనపు డైరెక్టర్‌గా దానమ్మను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆర్టీసీ డీఎం మంజులను హైదరాబాద్ బర్కత్‌పుర బస్‌డిపో మేనేజర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె స్థానంలో వేములవాడ బస్‌డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన మురళీకృష్ణ గద్వాల డిపో మేనేజర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అంధ విద్యార్థులకు చేయూత

ఆత్మకూరు, జూలై 21: అంధ విద్యార్థులకు చేయూతనిచ్చేందుకే సమ్మిళిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వసతి, కంప్యూటర్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు గాండ్ల శివకుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన సమ్మిళిత ఫౌండేషన్ అంధ విద్యార్థుల కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె నిర్వాహకుడు గాండ్ల శివకుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సమ్మిళిత ఫౌండేషన్ ప్రతినిధులు రవికాంత్ కుర్ని, వ్యవస్థాపకుడు గణేశ్‌రెడ్డి, డైరెక్టర్ శివకుమార్, రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

కూలుతున్న మట్టి మిద్దెలు

గట్టు, జూలై 21 : మూడు, నాలుగురోజులుగా కురుస్తున్న ముసురు వర్షంతో మట్టి ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ముసురు వర్షం కురుస్తుండడంతో మట్టమిద్దెలు పూర్తిగా తడిచి రంధ్రాలు పడి నీరు ఇండ్లలోకి చేరుతోంది. మండలంలోని మిట్టదొడ్డికి చెందిన చాకలి దౌలమ్మ మట్టి ఇల్లు శనివారం పాక్షికంగా కూలిపోయింది. దీంతో ఆమె నిరాశ్రయురాలైంది. ఇందువాసిలో కూడా మరో మట్టి ఇల్లు కూలినట్లు సమాచారం. కాగా మట్టి మిద్దెల్లో నివసిస్తున్న వారిని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

వర్షాలకు కూలిన ఇల్లు

ఆత్మకూరు, జూలై 21 : పట్టణంలోని మూడో వార్డుకు చెందిన గొల్ల కృష్ణన్నకు చెందిన ఇల్లు కుప్పకూలింది. ఇల్లు పాతబడడంతో కుటుంబసభ్యులు వేరే ఇంట్లో తలదాచుకోగా శనివారం అర్ధరాత్రి ఇల్లు కుప్పకూలింది. వర్షాలకు తాను నిలువనీడ కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తచేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, జూలై 21 : ఎడతెరపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు మండలంలోని పెద్దమార్ గ్రామానికి చెందిన ఎం.డీ మహబూబ్‌మియా ఇల్లు ఆదివారం కూలిపోయింది. ఇల్లు కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరులేదని బాధితుడు చెప్పారు. ఇల్లు కూలిపోవడంతో సర్వం కోల్పోవడం జరిగిందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

వనపర్తి టౌన్, జూలై 21 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ఆర్‌పీ గార్డెన్‌లో ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో వనపర్తి జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించినట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ తెలిపారు. ఈ పోటీల్లో 27మంది వనపర్తి విద్యార్థులు పాల్గొనగా అందులో నందు, సురేశ్, చరణ్, అమీనా, గౌరీనాథ్‌యాదవ్, హాసిని, విఘ్నేశాచారి, కినిషారెడ్డి, మోహన్ బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించినట్లు చెప్పారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి, కోశాధికారి ఎర్వ మహేశ్, అసోసియేషన్ సభ్యులు యుగంధర్‌గౌడ్, కిషన్‌నాయక్, కార్తీక, దీక్షిత్, ఫౌండర్ గడ్డం ప్రభాకర్‌గౌడ్, మాస్టర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురువ శ్రీహరి, మాసర్లు అభినందించారు.

ముసురుకుంది

గద్వాల, జూలై 21: జిల్లాలో మూడు రోజులుగా ముసురు వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం నుంచి ముసురు వర్షం కురుస్తుండడంతో ప్రజలతో పాటు రైతులు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. ఆదివారం జిల్లాలో కురిసిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.

జోగులాంబ గద్వాల జిల్లాలో..

గద్వాల 9.6మి. మీ, గట్టు 3.6 మి. మీ, ధరూర్ 6.2 మి. మీ, కేటీదొడ్డి 3.8 మి. మీ, మల్దకల్ 3.5మి. మీ, అలంపూర్ 2.8మి. మీ, ఇటిక్యాల 5.1మి.మీ, మానవపాడు 3.3మి. మీ, ఉండవెల్లి 2.6మి. మీ, వడ్డేపల్లి 2.6 మి. మీ, అయిజ 3.1 మి. మీ, రాజోళి 4.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. కాగా గద్వాల మండలంలో ఎక్కువగా 9.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా ఉండవెల్లి, వడ్డేపల్లి మండలాల్లో తక్కువగా 2.6 మిల్లీ మీటర్ల అతి తక్కువ వర్షపాతంగా నమోదైంది.

బదిలీ టీచర్లను రిలీవ్ చేయాలి

గద్వాల అర్బన్, జూలై 21 : 2024లో బదిలీ అయి ఇంకా కొత్త పాఠశాలలో చేరని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీయూ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త స్థానాలకు బదిలీ అయిన వారికి ఎల్‌పీసీ ఇవ్వకుండా రిలీవ్ చేయకుండా ఉండడంతో సమస్యగా ఏర్పడిందన్నారు. తక్షణమే సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతాప్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

రిజర్వాయర్లు నింపాలి

అయిజ, జూలై 21: కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నా నెట్టెపాండ్ ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లు నింపడంలేదని, ప్రాజెక్టు పరిధిలోని నాగర్‌దొడ్డి, ముచ్చోనిపల్లి, చిన్నోనిపల్లి రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నీటిని నింపి ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని అయిజ రైతు సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నమ్మిన రైతులకు సాగునీరు పుష్కలంగా అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాగర్‌దొడ్డి రిజర్వాయర్‌కు పూర్తిస్థాయిలో నీరు నింపకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

కొత్తకోట, జూలై 21 : కొత్త జాబ్ క్యాలెండర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని, అలాగే బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తకోట పట్టణంలోని ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను మొదటిగా భర్తీ చేయాలని, కొత్త జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రూ.2లక్షలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, పుట్టా ఆంజనేయులు, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మి, నిక్సన్, రమేశ్, మండ్ల రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

గోరింటాకు పండుగ

గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు

మదనాపురం, జూలై 21: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమిని పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరూ అరచేతులకు గోరింటాకు పెట్టుకొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో అనురాధ, గాయిత్రీ, ప్రవళిక, అర్చన, తిరుపతమ్మ, రాధ, భాగ్యలక్ష్మి, శారద, శివమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఆట స్థలానికి మరమ్మతులు

ఖిల్లాగణపురం, జూలై 21 : మండల కేంద్రంలోని కేజీబీవీ ఇంగ్లిష్ మీడియం విద్యార్థినుల సౌకర్యార్థం ఆట స్థలంలో చేపట్టిన మరమ్మతులను ఆదివారం కాంగ్రెస్ నాయకుడు సాయిచరణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల కేజీబీవీ విద్యార్థులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని పాఠశాల ఆవరణలో ఆట స్థలం వృథాగా ఉందని, ఆడుకునేందుకు దానిలో మరమ్మతులు చేపట్టాలని కోరడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి మరమ్మతు పనులకు ఆదేశించినట్లు చెప్పారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పల్లకీసేవలు
- మార్మోగిన సాయి నామస్మరణ

గద్వాలటౌన్, జూలై 21 : జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ప్రజలు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. గురుపౌర్ణమిని పుర్కరించుకొని గద్వాలలోని రాజవీధిలోని సాయి గీతా మందిరాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఉదయం 5గంటల నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకీసేవ, శేజా హారతి, ఊయల ఉత్సవం నిర్వహించారు. సాయిహోమం, సాయి సత్యవ్రతం, దత్తాత్రేయ వ్రతాలను నిర్వహించారు. అలాగే గురురాఘవేంద్రస్వామి ఆలయం, నదీఅగ్రహారం, పట్టణంలోని శంభునాథ మఠంలోని దత్త ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకృష్ణవేణి నదీహారతి సేవా సంఘం ఆధ్వర్యంలో నదీతీరాన ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కృష్ణవేణమ్మకు ప్రత్యేక పూజలు చేసి వాయనం సమర్పించారు. అలాగే భూలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జూలై 21 : మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామి వారి కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశుడి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పెద్దొడ్డి, ఉల్గెపల్లి, తాటికుంట తదితర గ్రామాల్లో అయా ఆశ్రమాలలో గురువులకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

అయిజ మండలంలో..

అయిజ, జూలై 21: అయిజ పట్టణం ఆదివారం సాయి నామ స్మరణతో మార్మోగింది. గురు పౌర్ణమిని పురస్కరించుకొని సాయిబాబా, అయ్యప్పస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం సాయిబాబాకు మేలుకొలుపు, హారతి, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, విశేషపూజలు చేసిన వేదపండితులు